


# సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229








ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 31 ఎడిటర్ : పాలగోని రాజేష్ బుధవారం 23 ఏప్రిల్ -2025 పేజీలు : 8 వెల : 4-00




# మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం

3

**కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు**
**అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం**
**లగచర్ల బాధితులకున్యాయం చేయాలి**
**లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం**
**మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక**

హైదరాబాద్,ఏప్రిల్22 :
కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ఆర్‌సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్ఆర్‌సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తున్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపివేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ-ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు.

## చిత్ర పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహం

### గద్దర్ అవార్డుల ఏర్పాటు అందుకే: భట్టి

హైదరాబాద్,ఏప్రిల్22
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలుగు చిత్రాలను మాత్రమే కాదు.. ఉర్దూ చిత్రాలను కూడా ప్రోత్సహిస్తామని తెలిపారు. గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డులపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ గుండె చప్పుడును తన పాటల ద్వారా విశ్వవ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్. చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ గద్దర్ బాణి, పాటలను అనుకరిస్తారు. గద్దర్ తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. ఆయన పేరు మీద అవార్డులు ప్రదానం చేయడం హర్షణీయం. హైదరాబాద్‌లో జరిగే చలన చిత్ర అవార్డులు ఘనంగా నిర్వహించాలి. అందుకు కావాల్సిన సహాయ సహకారాలను ప్రభుత్వం నుంచి అందిస్తామని అన్నారు. జూన్ 14న గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు. హెచ్ఐసీసీ వేదిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు- తెలిపారు.



14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఇస్తున్న ఈ పురస్కారాల ఎంపిక కోసం 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పా-టైంది. జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లు రాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు ఇటీవల వెల్లడించారు. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ప్రస్తుతం జ్యూరీ సభ్యులు పరిశీలిస్తున్నారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

**మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు**
**ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత**
**సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు**
**ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి**



3

## ధరణి భారంగా మారడంతోనే భూభారతి

**-భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ పట్టాలు**
**-రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



## ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

**రాష్ట్రపతిని నిర్దేశించే అధికారం సుప్రీంకులేదు**

**తన వ్యాఖ్యలను సమర్థించుకున్న ఉపరాష్ట్రపతి**

న్యూఢిల్లీ,ఏప్రిల్22
చట్టాలు చేయడం, సమస్యలు చర్చించడం ద్వారా పార్లమెంట్ మన ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన సంస్థ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. అన్నింటికీ పార్లమెంటును మించినది ఏదీ లేదని.. పార్లమెంటే అత్యున్నతమైనదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపెట్టడంపైన ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్లు గానీ, రాష్ట్రపతి గానీ శాసనసభ ఆమోదించిన బిల్లులను నిర్దేశ గడువులోపే పరిశీలించి ఆమోదించాలని తీర్పునిచ్చింది. గవర్నర్ రాష్ట్రపతికి బిల్లులని పంపినా.. మూడు నెలలోపే ఆ బిల్లులను క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన బిల్లులపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ స్పందించారు. పార్లమెంటే సుప్రీం

2



అని..రాష్ట్రపతి విధులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయవ్యవస్థకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి

## అంచనాలు పెంచి దోచేస్తున్నారు

**-విశాఖలో అప్పనంగా భూములు కట్టబెట్టారు**
**-పిఎసి సమావేశంలో ప్రభుత్వంపైజగన్ ఫైర్**

3





## వల్లభనేని వంశీకి మళ్లీ నిరాశ..

సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి మళ్లీ నిరాశే ఎదురైంది. ఆయన రిమాండ్‌ను ఎస్సీ, ఎస్టీ కోర్టు మరోసారి పొడిగించింది. మే 6 వరకు వంశీ రిమాండ్‌ను పొడిగించింది. ఈ కేసులో నేటితో ఆయన రిమాండ్ ముగుస్తుండటంతో వంశీ కస్టడీని మరోసారి పొడిగించాలంటూ పోలీసుల తరపు న్యాయవాది కోర్టులో తమ వాదనలను బలంగా వినిపించారు. దీంతో వల్లభనేని వంశీతో పాటు మరో నలుగురు నిందితులకు ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు మే 6వ తేదీ వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ తీర్పునిచ్చింది. ఈ కేసులో వంశీ రిమాండ్ ఖైదీగా విజయవాడ జిల్లా జైలులో ఉన్న సంగతి తెలిసిందే.

# సంపాదకీయం

## ఎన్నాళ్లీ ఉచిత భూ పందేరాలు !

మంగళవారం 22-4-2025

రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న భూ పందేరాలు సామాన్యులకు సంకటంగా మారుతున్నాయి. పేరుకు పరిశ్రమల యాజమాన్యాలకు కట్టబెడుతున్నా..తదుపరి కాలంలో ఇవి వ్యాపారానికి మార్చుకుంటున్నారు. ప్రజాప్రయోజనాలు పక్కకు పోతున్న తీరును పట్టించుకోవడం లేదు. ఇటీవల హైదరాబాద్ కంచెగచ్చిబౌలి లో 400 ఎకరాల భూ వివాదం ఈ కోవలోనిదే. గతంలో ఈ భూమిని ఓ పారిశ్రామిక వేత్తకు అప్పగించారు. దానిని కోర్టు ద్వారా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. కానీ కాంగ్రెస్ ఇక్కడ చిత్తశద్ధి ప్రదర్శించకుండా మళ్లీ అమ్మకానికి సిద్దపడింది. ఈ క్రమంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో సమస్య తీవ్రత తెలిసింది. ప్రభుత్వాలు తమ అవసరాలు లేదా ఉచిత పథకాల కోసం ఇష్టారీతిన భూములను కట్టబెడుతున్నారు. ప్రపంచాలు తిరుగుతూ రండి పెట్టుబడి పెట్టండి..భూములు ఇస్తాం..విద్యుత్ ఇస్తాం..నీరు ఇస్తాం అని ప్రాచారాలు సాగిస్తున్నారు. విశాఖలో గత వైకాపా ప్రభుత్వం అనుసరించిన రీతినే తాజాగా టిడిపి ప్రభుత్వం అనుసరిస్తోంది. ఇప్పటికే రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల్లో కమర్షియల్ కార్యకాలా పాల కారణంగా 15 ఎకరాల వరకు వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే తాజాగా టిసిఎస్‌కు భూములు కట్టబెట్టడం, అదికూడా అత్యంత చౌకకు అందచేయడం వివాదంగా మారింది. దీనిని విపక్ష వైకాపా కూడా వ్యతిరేకించింది. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా పేరొందిన విశాఖ నగరంలోని రుషికొండ ప్రాంతంలో ఎకరం కేవలం 99 పైసల చొప్పున టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టిసిఎస్‌కు 21.16 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా అప్పగించడం దారుణం. 99 పైసలకు ఎకరా ఎలా అప్పగిస్తారన్నదే సమస్య. రుషికొండలో భూమి విలువ రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ రేట్ల ప్రకారం ఒక చదరపు గజం రూ.30 వేలు ప్రాతిపదికగా తీసుకున్నా ఒక ఎకరం సుమారు రూ.15 కోట్లు. అంటే, టిసిఎస్‌కు ఇచ్చిన 21.16 ఎకరాల భూమి సుమారు రూ.320 కోట్లకు మించి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం 2012లో జారీ చేసిన జిఒఎంఎస్ 571 ప్రకారం ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వరాదు. 2జి స్పెక్ట్రమ్ కేసులో, ఇతర కేసుల్లో ప్రభుత్వ భూముల వంటి ప్రకృతి వనరుల విషయంలో ప్రభుత్వం ప్రజల ట్రస్టీగా మాత్రమే వ్యవహరించాలని, ఆ భూములను ప్రజా ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు మార్కెట్ ధర కన్నా తక్కువకు ఇవ్వకూడదని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చిన విషయం అందరికీ తెలిసిందే! కనుక రాష్ట్ర ప్రభుత్వ విధానాలనేగాక సుప్రీంకోర్టు ఉత్తర్వులను కూడా టిడిపి కూటమి సర్కారు ఉల్లంఘించినట్లే. ఒక్క 2024 ఏడాదిలో టిసిఎస్ రూ.62,165 కోట్ల లాభం గడించగా అటువంటి కంపెనీకి 99 పైసల లీజుకు విలువైన ప్రభుత్వ భూమిని ముట్టజెప్పడం హాస్యాస్పదం. నిజానికి భూములను ప్రైవేట్ సంస్థలే కొనుగోలు చేయించేలా చూడాలి. 99 పైసలకు ఇవ్వడమన్నది ఎక్కడి విధానమో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. నయా ఉదారవాద విధానాల్లో ముఖ్యాంశమైన ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అమలుకు ఇది తాజా ఉదాహరణ. ఈ నిర్ణయం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమన్న మేధావుల విమర్శలు పట్టించుకోవడం లేదు. ఇంత చౌకగా ఊమిని కట్టబెట్టడం, అదీ టిసిఎస్ లాంటి సంస్థకు కట్టబెట్టడం అసవరమా అన్నది ఆలోచనచేయాలి. ఆ భూ పందేరాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయడం అవసరం. ఆ ప్రాంతంలో టిసిఎస్ కంపెనీ ఒక ఐటి పరిశ్రమను పెట్టి 12 వేల ఉద్యోగాలు కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెబుతోంది కానీ గతంలో చాలా కంపెనీల యజమాన్యాలు పెట్టుబడులు పెడతామని, ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి చౌకగా ప్రభుత్వ భూములు తీసుకున్నారేతప్ప యువతకు ఉద్యోగాలు కల్పించలేదు. భూములు ప్రైవేటు కంపెనీల ఆధీనంలోనే ఉండడమేగాక వాటిని బ్యాంకుల్లో కుదువబెట్టి భారీగా రుణాలు తీసుకుని, ఆ తరవాత వాటినీ ఎగ్గొట్టిన ఉదంతాలెన్నో ఉన్నాయి. అనంతపురం లేపాక్షి మొదలు ఒంగోలు వాన్‌పిక్ శ్రీకాకుళం జిల్లా థర్మల్ కేంద్రాల వరకూ వేల ఎకరాల భూములు కార్పొరేట్ కంపెనీల కబంధ హస్తాల్లో చిక్కుకున్న విషయం చంద్రబాబుకు తెలియందికాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఇలాంటి పందేరాలు చూస్తూ ఉండడం సరికాదు. వందలు, వేల ఎకరాలను సంపన్నులకు కట్టబెట్టే ప్రభుత్వ పెద్దలు ఒక్క సెంటు- జాగా కూడా పేదలకు ఇవ్వరు. పేదల ఇళ్లకు మాత్రం మీనమేషాలు లెక్కబెడతారు. పడావు భూముల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని కూల్చి అరెస్టు చేయమని, లాఠీలకు పని చెప్పమనీ పోలీసులను పురమాయిస్తారు. ప్రజల సొత్తును, ప్రకృతి సంపదను అధికారంలో వున్నవారు తమ అనుయాయులకు కట్టబెట్టే ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం దాదాపు గత నాలుగు దశాబ్దాలుగా అమలవుతోంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, వైఎస్ హయాంలో ఇలాంటి పందేరాలు సాగాయి. ఇప్పుడు చంద్రబాబు మరోమారు తన గారడీ ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సరకార్ తెలంగాణ కూడా ఫార్మాపేరుతో ఇలాగే వ్యవహరిస్తోంది. అలాగే గత కెసిఆర్ ప్రభుత్వం కూడా ఇదే పెడధోరణిని సాగించింది. ఇప్పుడేమో భూముల పందేరంపై నంగనాచిలా కొట్లాట చేస్తోంది. భూములను కట్టబెట్టడంలో అంతా ఒకే తాను ముక్కలన్నది ప్రజలు గ్రహించాలి. ఇకపోతే ఉమ్మడి ఎపిలో 2006 నుండి 2011 మధ్య 88,492 ఎకరాల భూమిని వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 1,027 వివిధ కంపెనీలకు కట్టబెట్టింది. తద్వారా రాష్ట్ర ఖజానా అక్షరాలా లక్ష కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయిందని కాగ్ తేల్చింది. ఈ విధానాలను దేశంలోకి తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ కాగా ప్రస్తుతం ఓడరేవుల మొదలు విమానాశ్రయాలను సైతం అదానీ, అంబానీలకు కట్టబెడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ తీరు చూస్తూనే ఉన్నాం. గంగవరం పోర్టు కోసం పోరాటం చేసి భూములు అప్పగించిన వారు ఇప్పుడు నిరాశ్రయులయ్యారు. కానీ ఆ భూములను, పోర్టును ఆదానీ ఎగురేసుకు పోయారు. కారుచౌకగా భూములు అప్పగించడం, అనుచితమైన రాయితీలివ్వడం, చట్టాలను సడలించే విధానాలతో వచ్చే పెట్టుబడులు రాష్ట్రానికిగానీ, ప్రజలకుగానీ దీర్ఘకాలికమైన ప్రయోజనాలు కలిగించిన దాఖలాలు లేవు. టిసిఎస్ విశాఖలో 12 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నా ప్రస్తుతం అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇతర ఐటి కంపెనీలతో పాటు- ఉద్యోగుల సంఖ్య తగ్గించే దిశలో ఆ కంపెనీ కూడా ఉంది. ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం టిసిఎస్ విషయంలో తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి. రుషికొండలోని ప్రభుత్వ భూమిని మార్కెట్ ధరకు కేటాయించి, ఆదాయాన్ని రాబట్టుకోవాలి.

# యువ ఓటర్లు లక్ష్యంగా బిజెపి కార్యాచరణ

**జాతీయ భావాలతో ఆకట్టుకునేలా వ్యూహం**

హైదరాబాద్,ఏప్రిల్22(

బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి మార్చాక బిజెపిలో కొంత ఊపు తగ్గింది. తెలంగాణలో అధికారంలోకి చచ్చే ఛాన్స్ ఉన్నా కోల్పోయిందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు బిజెపి మళ్లీ పుంజుకునేలా యత్నాలు చేస్తోంది. ఈ దశలో కొత్త అధ్యక్షుడు ఎవరన్న చర్చ సాగుతోంది. సమర్థత కన్నా కులాల కుంపట్లు బిజెపిలో అగ్గి రాజేస్తున్నాయి. బిసిలకే అంటూ కొత్త నినాదం బయలు దేరింది. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా ఇంకా కొనసాగుతున్నందన ఆయన అటు కేంద్రంలోనూ..ఇటు రాష్ట్రంలోనూ దృష్టి పెట్టాల్సి వస్తోంది. ఇదే క్రమంలో తెలంగాణలో పార్టీ పటిష్టతపైనా పెద్దలతో చర్చిస్తున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో ఓట్ల వేసేది ఎక్కువగా యువతేనని బీజేపీ భావిస్తోంది. సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ వ్యాప్తంగా ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్యనే ఎక్కువ. తెలంగాణలో మొత్తం 3కోట్ల 03లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి ఓటరు ఎన్‌రోలింగ్ జాబితాలో దాదాపు 4లక్షల మంది 18-19 సంవత్సరాల వయసు ఉన్న కొత్త ఓటర్లు చేరుతున్నారు. మొత్తం ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్య కోటికిపైనే ఉంటుందని, ప్రతీ ఎంపీ , అసెంబ్లి సెగ్మెంట్‌లో వీరి ఓట్లు గెలుపోటములను నిర్ణయిస్తాయని బీజేపీ అంచనా వేస్తోంది.అందుకే యువత ఓట్లను పొందాలంటే జాతీయవాద అంశాలపై వరుస కార్యక్రమాలను నిర్వహించాలని



బీజేపీ అధిష్టానం రోడ్ మ్యాప్ ఇచ్చినట్లుగా తెలస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో చాపకింద నీరులా విస్తరించి అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ ప్రణాళికలు సిద్దం చేసుకుంది. జాతీయవాద అంశాలతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. జాతీయవాద అంశాలను ప్రజల్లో మరీముఖ్యంగా యువతరాన్ని ఆకట్టుకునేవిధంగా ప్రస్తావిస్తూనే స్థానిక సమస్యలను కూడా లేవనెత్తాలని భావిస్తోంది. ఎంపి ఎన్నికల్లో మంచి ఫలితాలు రావడంతో ఇప్పటి నుంచే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పార్టీ యోచిస్తోంది. జాతీయవాద అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం వెనక యువత ఓట్లను కొల్లగొట్టడమే కాషాయ పార్టీ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. దీర్ఘకాలిక వ్యూహం లక్ష్యంగా చేసుకుని వరుసగా జాతీయవాదాన్ని తట్టిలేపే కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. అధిష్టానం ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి జిల్లాకు , ప్రతి అసెంబ్లి నియోజకవర్గానికి ప్రత్యేకంగా కో.ఆర్డినేటర్లను నియమించి పనిచేస్తోంది. ఇప్పటికే ఆరెస్సెస్ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఎలా సైలెంట్ గా ప్రచారం చేస్తుందో అలా తెలంగాణలోనూ కార్యచరణ ప్రారంభించింది. పోలింగ్ బూత్‌స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో , రాష్ట్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలను ప్లాన్ చేసుకుంటున్నారు. దేశ విభజన సమయంలో చోటు చేసుకున్న మారణకాండపై ప్రచారం, దేశ విభజన గాయాలకు చెందిన ఫోటోలు, ఫీల్మ్‌లను, నాటి వార్తా పత్రికల ప్రతులను ప్రదర్శన చేయడం కూడా వీరి లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ బాగా ఉపయోగిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలనాటికి ప్రతి పల్లెలో జాతీయవాదాన్ని తట్టిలేపుతూ యువతను సంఘటితం చేసేలా బీజేపీ ఎ÷-లాన్ చేసిందని అంటున్నారు. ఇది వర్కవుట్ అయితే సైలెంట్ ఓట్ల సునామీ ఉంటుందని బీజేపీ వర్గాలు నమ్మకంతో ఉన్నాయి. జమిలి ఎన్నికల గురించి పలవరిస్తున్న బిజెపి దీనిని త్వరగా ముందుకు తీసుకుని వెళ్లేందుకు ప్రయత్నం మొదలు పెట్టింది.

# సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ అరెస్ట్

అమరావతి,ఏప్రిల్22

ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులను మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఆంజనేయులు పనిచేశారు. ప్రస్తుతం ఆయన సస్పెన్షన్‌లో ఉన్నారు. ముంబై నటి జత్వాని కేసులో ఆంజనేయులు నిందితుడిగా ఉన్నారు. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై థర్డ్ డిగ్రీ కేసులో కూడా ఆంజనేయులు నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. నేటి వరకు బెయిల్‌కు కూడా ఆంజనేయులు న్యాయస్థానంలో పిటీషన్ వేయలేదు. ఆంజనేయులను విజయవాడకు ఏపీ పోలీసులు తీసుకురానున్నారు. జగన్ ప్రభుత్వంలో నటి జత్వానీపై వైసీపీ నేత విద్యాసాగర్ ఆమెను తీవ్ర వేధింపులకు గురిచేశాడు. ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముంబై వెళ్లి జత్వానీతో సహా ఆమె కుటుంబాన్ని అరెస్ట్ చేసిన సంఘటన ఆ సమయంలో చర్చనీయాంశంగా మారింది. ఓ ప్రముఖ వ్యాపారవేత్తపై జత్వాని కేసు వేయడంతోనే పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఈ కేసును వాపస్ తీసుకోవాలని జత్వానీపై తీవ్ర ఒత్తిడికి గురిచేశారు. ఈ విషయంలో పీఎస్ఆర్ ఆంజనేయులు, సీపీ కాంతిరాణాటాటా, విశాల్ గున్నీల పాత్ర ఉందని ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ కేసును సీరియస్‌గా విచారణ చేపట్టింది.

# శిక్షణ విమానం కుప్పకూలి పైలట్ మృతి

గాంధీనగర్,ఏప్రిల్22

ఓ శిక్షణా విమానం కుప్పకూలడంతో అందులో ఉన్న ట్రైనీ పైలట్ మృతి చెందాడు. ఈ ఘటన గుజరాత్‌లోని అమ్రేలీ జిల్లాలో జరిగింది. అమ్రేలి పట్టణంలోని గిరియా రోడ్ ప్రాంతంలోని నివాస ప్రాంతంలో మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో విమానం కూలిపోయిందని అమ్రేలి పోలీసు సూపరింటెండెంట్ సంజయ్ ఖరత్ అన్నారు. అధికారుల వివరాల ప్రకారం.. అమ్రేలి విమానాశ్రయం నుండి బయలుదేరిందన ఓ ప్రైవేటు- సంస్థకు చెందిన శిక్షణ విమానం కాసేపటికే కూలిపోయింది. శాస్త్రి నగర్ ప్రాంతం సమీపంలో కూలిపోయిన విమానంలో మంటలు చెలరేగి దగ్ధమైంది. దీంతో అందులో ఉన్న ట్రైనీ పైలట్ చనిపోయాడు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని ఎస్పీ తెలిపారు.

# సిఐని బెదిరించిన బోరుగడ్డ అనిల్ కేసు

## -విచారణను 30కి వాయిదా వేసిన అనంత కోర్టు

అనంతపురం,ఏప్రిల్22 సీఐని బెదిరించారన్న కేసులో రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్‌ను అనంతపురం జిల్లా జైలులోనే ఉంచాలని మొబైల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. చర్చి భూమికి సంబంధించిన కేసులో అప్పటి మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ మురళీ కృష్ణను బెదిరించారనే ఆరోపణతో బోరుగడ్డ అనిల్‌పై గతంలో కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి మంగళవారం వాయిదా ఉండటంతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉంటున్న అనిల్‌ని పోలీసులు పీటీ వారెంట్‌పై అనంతపురం తీసుకొచ్చారు. ఈ కేసుపై విచారణ చేపట్టిన మొబైల్ కోర్టు న్యాయమూర్తి.. విచారణను ఏప్రిల్ 30కి వాయిదా వేశారు. తదుపరి వాయిదా దగ్గర్లోనే ఉండటంతో రాజమహేంద్రవరం జైలుకు కాకుండా అనంతపురం జిల్లా జైలులోనే అనిల్‌ను ఉంచాలని న్యాయమూర్తి ఆదేశించారు.

# ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

తాజాగా విమర్శలపై మరోసారి ఆయన స్పందించారు. తాను అన్న వ్యాఖ్యలకు కట్టు-బడి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జగదీప్ ధన్‌కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుపై తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం తాను మాట్లాడిన ప్రతి మాట.. అత్యున్నతమైన జాతి ప్రయోజనాలతో చేసిందే అని అన్నారు. పార్లమెంటే అత్యున్నతమైనది.. న్యాయవస్థ 'సూపర్ పార్లమెంట్' పాత్రను పోషించలేదు, కార్యనిర్వాహక వర్గంలోకి ప్రవేశించలేదు అని అన్నారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంపై ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు కంటే పార్లమెంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైంది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. పార్లమెంటే అన్నింటికీ సుప్రీం అని తేల్చి చెప్పారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని గుర్తుచేశారు. ఇటీవల బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివాదంగా మారింది. నిర్ణీత గడువులోగా రాష్ట్రపతి సమ్మతి తెలపాలని తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా వక్ఫ్ చట్టం తదుపరి విచారణ వరకు వాయిదా వేసింది. ఈ నిర్ణయాలే అధికార పెద్దలకు కోపం పుట్టించింది. ఉప రాష్ట్రపతి దగ్గర నుంచి బీజేపీ నేతలంతా సుప్రీం ధర్మాసనంపై విరుచుకు పడుతున్నారు. సుప్రీంకోర్టే ఆదేశాలు ఇస్తే.. ఇక పార్లమెంట్ మూసేసుకోవడం బెటర్ అంటూ ధ్వజమెత్తారు. ఇక బీజేపీ నేతల వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. సుప్రీంకోర్టును బీజేపీ నేతలు బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు.

## విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**విపత్తు నిర్వహణ సమీక్షలో మంత్రి అనిత**

# వడదెబ్బ మృతులకు4 లక్షల పరిహారం

అమరావతి,ఏప్రిల్22

వడ దెబ్బతో మృతి చెందినవారి కుటుంబానికి రూ.4 లక్షల పరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్టుహోంశాఖ మంత్రి వంగలపూడి అనిత... తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు.. వడగాల్పులు, రాబోయే వర్షాకాలానికి సంసిద్ధతపై చర్చించారు.. ఈ సమీక్షలో హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత.. వాతావరణ మార్పులకు తగ్గట్లు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని తెలిపారు.. ప్రణాళికతో సమయం నిర్దేశిరచుకుని ముందుకెళ్లాలి.. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వడగాల్పులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.. గతేడాది నంద్యాలలోని గోస్పాడులో అత్యధికంగా 47.7డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది.. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి.. 2025 ఏప్రిల్‌లో పల్నాడు జిల్లా నరసరావుపేటలో 43.7 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయ్యిందని తెలిపారు.. 2014, 15, 16 సంవత్సరాల్లో అత్యధికంగా 49.1, 50.3, 48.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యిందన్నారు. ఇక, తాగునీటి అవసరాలపై హోంమంత్రి అనిత ఆరా తీశారు.. పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉన్నట్లు- సీడీఎంఏ డైరెక్టర్ సంపత్ వెల్లడించారు.. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళు తున్నట్లు తెలిపారు సీడీఎంఏ డైరెక్టర సంపత్.. రాబోయే రోజుల్లో వడగాల్పులకు గల అవకాశాలపై హోంమంత్రి ఆరా తీయగా.. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటి నిల్వ చేసినట్లు- తెలిపిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు.. 92 మండలాలను ముందస్తుగా గుర్తించి ఆ ప్రాంత ప్రజలకు నీటి కష్టాలు లేకుండా ఏర్పాట్లు- చేసినట్లు- వెల్లడించారు.. పాఠశాలల్లో నీటితో పాటు-, ఎన్జీవో, విరాళాల ద్వారా మజ్జిగ పంపిణీ చేయాలని స్పష్టం చేశారు.. వడగాల్పుల ద్వారా వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం 5,145 పడకలను, 768 అంబులెన్సులు, సిద్ధం చేయడమే కాకుండా వైద్యులకు తగు శిక్షణనిచ్చి అప్రమత్తంగా ఉంచినట్లు- పేర్కొన్నారు వైద్యశాఖ అధికారి.. వడదెబ్బ మరణాలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత.. ఎండలు, వడగాల్పులపై అవగాహన పెంచాలన్న విపత్తు నిర్వహణ శాఖ మంత్రి.. సచివాలయం, వార్డు సచివాలయం, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను అప్రమత్తం చేసినట్లు- విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్.. రాష్ట్రవ్యాప్తంగా 20 నగరాలలో వడగాల్పుల అప్రమత్తత దిశగా యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు.. ఇక, వడాల్పులతో మృతి చెందిన వారికి రూ.4 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించినట్టు వెల్లడించారు.

# మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం

ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ-ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు- సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ-, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు- కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు.రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు విరాళం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,ఏప్రిల్22 తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు.మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్‌బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యున్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యూయేషన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు- చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటింగ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధింత ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ- సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.

# అంచనాలు పెంచి దోచేస్తున్నారు

అమరావతి,ఏప్రిల్22(ఆర్ఎన్ఎ): ప్రతిపనిలోనూ అంచనాలను పెంచి దోచేస్తున్నారని, కూటి ప్రభుత్వంపై వైకాపా అధినేత జగన్ మండిపడ్డారు. ఈ మేరకు పార్టీ పొలిటికల్ అఫర్స్ కమిటీ ,పీఏసీ సమావేశంలో ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రోమన్ రాజుల కాలంలో గ్లాడియేటర్‌లను పెట్టి.. గ్యాలరీల్లో

ప్రజలను పెట్టి, మనుషులను చంపుకునే పోటీలు పెట్టేవారు. వినోదం కింద రోజుకో దుర్మార్గమైన ఆటలు పెట్టి.. ప్రజలను అందులో మునిగేలా చేసేవారు. దీనివల్ల ప్రజలు తమ కష్టాలను, బాధలను వదిలేస్తారని అభిప్రాయం.. ఇప్పుడు మన పరిస్థితి అలానే ఉంది.. విశాఖలో 3వేల కోట్ల భూమిని ఊరుపేరులేని కంపెనీకి రూపాయికే కట్టబెట్టారు. లులూ గ్రూపునకు 1500-2000 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారు. రాజధానిలో నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచేస్తున్నారు. అప్పటి రేట్లతో పోలిస్తే సిమెంటు, స్టీల్ రేట్లు పెరిగాయి. 36 వేల కోట్ల పనులను ఇప్పుడు 77 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తీసేశారు.. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకు వచ్చారు. ఇంత దోపిడీని గతంలో ఎప్పుడూ చూడలేదని వైఎస్ జగన్ అన్నారు. గతంలో మనం చేసినట్టుగా ఎందుకు బటన్‌లు నొక్కడంలేదని అడిగాను. బటన్‌లు నొక్కితే చంద్రబాబు లాంటివారికి ఏమీ రాదు. ప్రజల ఖాతాలకే నేరుగా వెళ్తోంది. అందుకనే చంద్రబాబు బటన్‌లు నొక్కడంలేదు అంటూ ఎద్దేవా చేశార.. రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు తగ్గిపోతున్నాయి.. దేశ వ్యాప్తంగా ఆదాయాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ పెద్దల జేబుల్లోకి ఆదాయాలు పెరుగుతున్నాయి. ఏదైనా ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన సమస్య బయటకు వచ్చిందంటే, వెంటనే చంద్రబాబునాయుడు డైవర్ట్ చేస్తున్నాడు. ఏమీలేకపోతే.. జగన్ మీద ఎవరో ఒకర్ని తీసుకు వచ్చి మాట్లాడిస్తున్నాడు. లేకపోతే ఎవరో ఒకర్ని అరెస్టు చేస్తున్నాడు. ప్రజల నోటిలోకి నాలుగేళ్లు ఇప్పుడు ఎందుకు పోవడంలేదు. గత ప్రభుత్వ పథకాలన్నీ ఎందుకు రద్దుచేశారని ప్రశ్నించారు..

సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ఆరోగ్యశ్రీ పూర్తిగా ఎత్తివేశారు. 3500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారు.. ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వడంలేదు. ప్రతి క్వార్టర్‌కు 700 కోట్లు- ఇవ్వాలి. ఫీజు రియింబర్స్ మెంట్, వసతీ దీవెన కింద 3900 కోట్లు- బకాయి గత ఏడాది పెట్టారు. ఇప్పుడు ఈ ఏడాది ప్రారంభమైంది. మళ్లీ ఈ ఏడాది ఫీజు రియింబర్స్‌మెంట్ కలుపుకుంటే 7 వేల కోట్లకు గాను 700 కోట్లు- ఇచ్చాడు. ఏ రైతుకు గిట్టు-బాటు- ధరలేదు. పెట్టు-బడి సహాయం లేదు. ఉచిత పంటల బీమా లేదు.. వ్యవస్థల్లో పారదర్శకత లేదు. పెన్షన్లు నాలుగు లక్షలు తగ్గించాడు. కొత్తగా ఒక్క పెన్షన్ ఇచ్చింది లేదు. ఎక్కడ చూసినా రెడ్‌బుక్ పాలనే కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆఈ గణనీయమైన పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. వైసీపీ యుద్ధ వాతావరణంలోనే పుట్టిన పార్టీ.. అంతేకాదు పార్టీ పుట్టిన తర్వాత పదేళ్లపాటు మనం యుద్ధ వాతావరణంలోనే ఉన్నామని గుర్తుచేశారు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. పీఏసీ సమావేశంలో నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పొలిటికల్ అడ్వైజరీ కమిటీ- పార్టీలో అత్యున్నతమైనది. ఇందులో తీసుకునే నిర్ణయాలు పార్టీ దశ, దిశను నిర్ణయిస్తాయి. ప్రతి అంశం మీద పార్టీకి దిశా నిర్దేశర చేస్తుంది. వివిధ అంశాల మీద సమగ్రంగా చర్చిస్తూ, పార్టీకి సూచనలు చేస్తుంది. పార్టీ ఏం చేయాలన్న దానిపైన కూడా తగిన ఆలోచనలు చేస్తుంది.. సలహాలు ఇస్తుందన్నారు.. ఇప్పుడు పార్టీని పునర్ నిర్మించే కార్యక్రమంలో భాగంగా వివిధ బాడీలను నిర్మిస్తూ వస్తున్నాం. జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు- నియోజకవర్గాలకు అబ్జర్వర్లు, పీఏసీ ఏర్పాటు- ఇలా అన్నిరకాలుగా పార్టీ నిర్మాణం అవుతోంది.. గ్రామస్థాయికి కూడా పార్టీ వెళ్లాలి.. బూత్ లెవల్ కమిటీలు కూడా ఏర్పాటుచేసుకోవాలి.. వచ్చే ఆరు నెలల్లో మొత్తం నిర్మాణం పూర్తికావాలని ఆదేశించారు. ప్రజల తరఫున మనం పోరాటాలు ఇప్పటికే మొదలుపెట్టాం. పోరాటాలు ముమ్మరం చేస్తాం అన్నారు వైఎస్ జగన్.. ప్రజల తరఫున గొంతు విప్పాలి. అందరూ ప్రజల తరఫున మాట్లాడాలన్న ఆయన.. పార్టీ అధికారంలోకి వస్తుంది.. మరింతగా ప్రజలకు సేవలందిస్తుందన్నారు.. పార్టీకి పెద్దగా మీడియా లేదు.. కానీ, టీడీపీకి పత్రికలు, అనేక ఛానల్లు ఉన్నాయి..

సోషల్ మీడియాలో వారికి ఉన్మాదులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామస్థాయిలో కార్యకర్తను తయారుచేయాలి. అన్యాయాలను ఎదిరించడానికి, ప్రజల ముందు పెట్టడానికి ఫోన్ అనే ఒక బ్రహ్మాండమైన సాధానాన్ని వాడుకోవాలని సూచించారు.. కాంగ్రెస్ పార్టీని విభేదించి బయటకు వచ్చినప్పుడు మనపై ఇప్పటి మాదిరిగానే తప్పుడు ప్రచారాలు, దుర్మార్గపు ప్రచారాలు చేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడిపై వ్యతిరేకతను మూసేయడానికి ప్రయత్నిస్తున్నారు.. రాష్ట్రాన్ని ఒక భయంలో పెట్టి, పాలన కొనసాగించాలన్న చంద్రబాబు నాయుడి ధోరణిపై కచ్చితంగా ప్రజలు తగిన రీతిలో స్పందిస్తారన్నారు.. చంద్రబాబు పెడుతున్న కేసులకు ఏమవుతుంది..? జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు అన్నారు జగన్.. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితులు లేకుండా చేశారని గుర్తుచేసుకున్నారు.. ఈ ప్రభుత్వం ఎన్నికేసులు పెడితే, ప్రజలు అంతా స్పందిస్తారని తెలిపారు.. ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, పన్నాగాలు తాత్కాలికం.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మన చేసే పోరాటాలు, ప్రజా సమస్యలపట్ల స్పందిస్తున్న తీరును ప్రజలు గుర్తిస్తారు. ఈ మూడు సంవత్సరాలు కూడా ప్రజల్లోకి ఉధృతంగా వెళ్లాలి.. ప్రజల తరఫున గట్టిగా ప్రశ్నించాలి, పోరాటంచేయాలి.. ఎలాంటి రాజీపడొద్దు అంటూ దిశానిర్దేశర చేశారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..



# ధరణి భారంగా మారడంతోనే భూభారతి

భువనగరి,ఏప్రిల్22(

ధరణి పోర్టల్ ప్రజలకు భారంగా మారిందని, అందుకే భూ భారతి తీసుకొచ్చాం అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇక, నలుగురు వ్యక్తులు చేసిన చట్టమే ధరణి.. ధరణి పోర్టల్ అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిస్ట్రేషన్లు జరగలేదని ఆరోపించారు. యాదాద్రి జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో భూ భారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ భారతి చట్టం అందరి ఆమోదయోగ్యంతో చేశామని తేల్చి చెప్పారు. మే 1వ తేదీ నుంచి 28 జిల్లాలోని ఒక్కో మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా సెలెక్ట్ చేసుకుని అమలు చేస్తాం అని మంత్రి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇక, రాష్ట్రంలో భూమి లేని నిరు పేదలకు ఇందిరమ్మ భూమీ పట్టాలు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదు.. కానీ, వీఆర్ఓ వ్యవస్థ రద్దు చేశాడని మండిపడ్డాడు. అధికారులు భూ భారతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ భూ భారతి పోర్టల్ వాళ్ల ప్రతి ఒక్కరు సులభంగా భూ సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు.

# మానవత్వం చాటుకున్న

# ఇన్ స్పెక్టర్ నాగరాజుగౌడ్

**కేసుల విషయంలో కరకుగా వ్యవహరించడమే పోలీసులకు తెలుసని అనుకుంటారు.**

**అది తప్పు అని అనేక సందర్భాలు తెలిపిన ఘటనలు ఉన్నాయి. అలాంటిదే ఈ ఘటన.**



హయత్ నగర్-సూర్యటూడే

హైదరాబాద్ పరిధిలోని పోలీసులు మానవత్వం తో స్పందించి ఓ ప్రాణం నిలిపారు. హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. నాగరాజు గౌడ్, డ్రైవర్ ఏఆర్‌పీసీ రామకృష్ణ పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్నారు. ఆ సమయంలో ఓ ప్రమాదంలో గాయపడి పడివున్న మహిళను గమనించారు. వెంటనే స్పందించిన నాగరాజు గౌడ్ ఆస్పత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఐతే.. అంబులెన్స్ రావడానికి ఆలస్యం అవుతుందని.. పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో హాస్పిటల్ తీసుకెళ్లారు. ఐతే సమయానికి చికిత్స అందించడం తో ఆమె ప్రాణాలు నిలిచాయి. ఆలస్యం అయి ఉంటే ప్రాణాలకే ముప్పు ఉండేదని వైద్యులు చెప్పారు. ఇన్ స్పెక్టర్ నాగరాజుగౌడ్ స్పందించిన తీరుపై వెల్లువెత్తుతున్న అభినందనలు మానవత్వంతో ఆలోచించి ప్రాణాలు నిలిపిన వారికి హ్యాట్సాఫ్ చెప్తున్నారు. పోలీసులు అంటే.. కోపం, రౌద్రమే కాదు.. మానవత్వం కూడా ఉంటుందని నిరూపించారని అంటున్నారు. వారి స్పందన ఒక జీవితాన్ని కాపాడింది అంటున్నారు. ఈ ఘటన పోలీసులపై మరింత గౌరవాన్ని పెంచింది. అలాగే రాచకొండ కమిషనరేట్ సేవా తత్వాన్ని ప్రజలకు మరింత తెలియజేసింది అని ప్రజలు చెప్తున్నారు. నాగరాజు గౌడ్, రామకృష్ణకు సెల్యూట్ చేస్తున్నారు

# ఇంటర్ పరీక్ష ఫలితాల్లో సోషల్ వెల్ఫేర్ గంధం వారి గూడెం నల్గొండ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రతిభ

గుడిపల్లి మండలం(కోదండాపురం గ్రామం )సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 22




ఇంటర్ పరీక్ష ఫలితాల్లో సోషల్ వెల్ఫేర్ గంధం వారి గూడెం నల్గొండ గురుకుల జూనియర్ కళాశాల లో విద్యార్థిని ప్రతిభ 973 మార్కులతో రాష్ట్రస్థాయిలో 16వ ర్యాంక్ సాధించిన పోలే దీక్షిత కు అభినందనలు తెలియజేశారు సోషల్ వెల్ఫేర్ గంధం వారి గూడెం నల్గొండ గురుకుల కాలేజీ ప్రిన్సిపల్ లలిత కుమారి గారు అభినందించారు దీక్షిత గుడిపల్లి మండలం కొందడాపురం గ్రామం నికి చెందిన విద్యార్థిని మాట్లాడుతూ మా తల్లి తండ్రుల సహకారముతో నేను మంచిగా చదువుతున్నను డాక్టర్ అవ్వడమే తన లక్ష్యమంటూ చెప్పారు దీక్షిత తల్లిదండ్రులు పోలే మహేందర్ ఇందిరమ్మ కుమార్తె వారు కూడా అభినందించారు కోదండపురం గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు దీక్షితను అభినందించారు

# మహిళా సంపూర్ణ ఆరోగ్యమే ఐసిడిఎస్ లక్ష్యం



దేవరకొండ, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 22

చెరుకుపల్లి గ్రామంలో ఒకటవ అంగన్వాడీ సెంటర్ లో పోషణ పక్షం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెక్టార్ సూపర్వైజర్ మాదిరెడ్డి రేణుక హాజరయ్యారు. అంగన్వాడీసెంటర్ లో పూర్వ ప్రాథమిక పూర్తి చేసుకున్న చిన్నారుల అభివృద్ధి గురించి తెలుసుకున్నారు. తల్లి తండ్రులకు పోషకాహారం గురించి వివరించారు.అసెస్మెంట్ కార్డు లు ఇవ్వడంతోపాటు , గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన ఆహార జాగ్రత్త,లుబాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు , బిడ్డకు ఆరు నెలలు వచ్చిన వెంటనే అనుబంధాహారం, బాలామృతం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలవరకు ఖచ్చితంగా తినిపించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింత లు, టిచర్లు,పార్వతమ్మ , భారతి , పార్వతి, శ్రీదేవి,తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# భూ భారతితో రెవెన్యూ సమస్యలు పరిష్కారం

**-ఎమ్మెల్యే రంగారెడ్డి**
**-రైతు మేలు కోసం, ప్రజా పాలనలో చారిత్రాత్మక నిర్ణయం**
**-ధరణిని బంగాళాఖాతంలో పడేశాం**
**-భూములు ఆక్రమించినోళ్లను వదిలిపెట్టం**
**ఫార్మా రైతులకు అండగా ఉంటా, నన్ను నమ్మండి**

యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 22):. తెలంగాణ రాష్ట్రంలో ధరణి తో ఒకే కుటుంబం, భూములు ఆక్రమించి, ప్రజల సంపదను కొల్లగొట్టిందని, అందుకే ధరణిని బంగాళాఖాతంలో పడేసామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలో సాయి శరణం ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఆర్ డి ఓ అనంతరెడ్డి భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణిలో పరిష్కారం కాని సమస్యలను భూభారతిలో తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ వరకు సమస్యలు పరిష్కారం అవుతాయని అవగాహన కల్పించారు. అసైన్మెంట్, భూదాన్, ఇనాం, ఓ ఆర్ సి, సేల్స్ సర్టిఫికెట్, 38 ఈ సర్టిఫికెట్ ఆర్డిఓ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని అన్నారు. సాదా బైనాములు క్రమబద్ధీకరణ 2014 కన్నా ముందు గ్రామీణ వ్యవసాయ భూమి, బాండ్ పేపర్ పైన, తెల్ల కాగితం పైన రాసుకున్న పేపర్ పైన ఆర్డీవో కార్యాలయాల్లో రికార్డులు ఎక్కించడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి రైతుకు భూ ఆధార్ కార్డు ఇస్తామన్నారు. ధరణిలో పరిష్కారం గాని సమస్యలు, భూభారతి చట్టంలో మార్పులు వచ్చాయని అన్నారు. 2020 సంవత్సరంలో పాత పాస్ బుక్ లో మిస్సయిన భూములను కొత్త రికార్డులో ఆన్లైన్లో ఎక్కించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఫార్మా రద్దు చేస్తామని, మాట ప్రకారం ఎమ్మెల్యే కట్టుబడి ఉన్నానని చెప్పారు. విషపూరితమైన కంపెనీలను రానీయకుండా కాపాడుతానని వాగ్దానం చేశారు. అధికారం లేకపోయినా ఫార్మా రైతుల పక్షాన ఉండి పోరాటం చేసిన ఘనత మల్రెడ్డిదే, అధికారంలో ఉన్న ఫార్మా రైతుల వెంటనే ఉంటా పోరాడుతా అని అన్నారు. గత ప్రభుత్వంలో తీసుకున్న భూములను









ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని తెలియజేశారు. మిగతా 2500 ఎకరాలు భూమిని తీసుకోమని భరోసా ఇచ్చారు. రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

**ఎమ్మెల్యేతో ఫార్మా రైతులు రసభస**

భూభారతి చట్టం అవగాహన సదస్సులు ఫార్మా గ్రామాల రైతులు ఎమ్మెల్యే రంగారెడ్డి పై విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే మాట్లాడిన తర్వాత ఫార్మా రైతులతో వారి ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. 2500 ఎకరాల భూమి 400 మంది రైతులు కోర్టు స్టే లో ఉన్న భూములని ఆన్లైన్లో ఎక్కించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ఫార్మా రైతులకు అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులకు రికార్డుల్లోకి ఎక్కించమని చెప్పకుండా మాట దాటేసే ప్రయత్నం చేశారే తప్ప, వారికి హామీ ఇవ్వలేకపోయారు. ఎమ్మెల్యే పసలేని ప్రసంగమని రైతులు ఎమ్మెల్యే పై నిప్పులు చెరిగారు. ఈ ప్రభుత్వం వచ్చినా పేదల భూములు గుంజుకోవడమే తప్ప, అభివృద్ధి చేసేది ఏమీ లేదని వాపోయారు. మా భూములు మాకు కావాలి, భూములైతే ప్రభుత్వానికి ఇచ్చేది లేదని ఎమ్మెల్యేకు తెగేసి చెప్పారు, ఎమ్మెల్యే ఫార్మా రైతులకు ఏమి చెప్పలేక సభ నుంచి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో యాచారం తహసిల్దార్ అయ్యప్ప, డిటి కీర్తిసాగర్, ఆర్ ఐ రామకృష్ణ, మురళి, మార్కెట్ డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీపతి గౌడ్, అమృత సాగర్, మాజీ సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మోటె శ్రీశైలం, లిక్కి పాండురంగ రెడ్డి, వెంకట్ రెడ్డి, చీర శేఖర్, మర్రిపల్లి అంజయ్య యాదవ్, బిల్లా కంటి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కమనీయం కడు రమనీయం
# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం




చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 22

కోరిన కోరికలు తీర్చే దైవంగా కొంగు బంగారమై ఇంటింటా కొలువై ఉన్న శ్రీశ్రీ శ్రీ కుర్మాచల శ్రీ సీతారామచంద్ర స్వామి మూర్తుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ గా అంగరంగ వైభవంగా చింతపల్లి మండల పరిధిలోని మోదుగుల మల్లేపల్లి గ్రామంలో మంగళవారం స్వామి వారి గుట్టపై నిర్వహించారు. ప్రతి ఏటా ఏప్రిల్ నెలలో స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు గుట్టపై ఆనవాయితీగా నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా సోమవారం నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర మూర్తుల కళ్యాణ మహోత్సవం వేలాది మంది భక్తుల నడుమ వేద బ్రాహ్మణులచే వేద మంత్రోచ్చరణలతో స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ఉత్సవ విగ్రహ మూర్తులను, తలంబ్రాలను, స్వామివారికి నూతన వస్త్రాలను డప్పు వాయిద్యాలతో గుట్ట పైకి ముందుగా తీసుకువచ్చారు. అనంతరం జిల్లా నలుమూల నుండి విచ్చేసిన భక్తుల నడుమ స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగ గా నిర్వహించారు. సాక్షాత్ శ్రీ సీతారామచంద్ర మూర్తు లే ఇక్కడికి విచ్చేసి భక్తులతో కళ్యాణం చేయించుకున్నట్లుగా భక్తులు తన్మయమయ్యారు.ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి వివిధ పార్టీల ముఖ్య నాయకులు హాజరై కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు గందు శ్రీనివాస్, గడిగ నరసింహ్మ,కొప్పుల జంగయ్య గౌడ్, గందు వెంకటయ్య, ముద్దం కృష్ణయ్య, గడిగ మారయ్య,చందూరు అబ్బయ్య, తమ్మడగొని జంగయ్య,మాజీ సర్పంచ్ మర్ల వెంకటయ్య యాదవ్, వేద పండితులు వైద్యుల రవీంద్రనాథ్ శర్మ, ప్రవీణ్ శర్మ,,బాలయ్య శర్మ,సోమనాథ్ శర్మ, వింజమూర్ సంతోష్ కుమార్ శర్మ, వింజమూరు లక్ష్మణ్ శర్మ, గ్రామ పెద్దలు భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## ఏప్రిల్ 27న మోడల్ స్కూల్ ప్రవేశ పరిక్ష

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 22

ఈ నెల 27వ తేదిన చింతపల్లి మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు చింతపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అముతుల్ జమాల్ అస్రా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశాలకు సంబంధించి ఉదయం 10.గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. 7వ తరగతి నుండి 10వ తరగతిలో ప్రవేశాలకు అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. చింతపల్లి మండలకేంద్రంలో ఉన్నటు వంటి మోడల్ స్కూల్ లోనే ప్రవేశపరీక్ష ఉంటుందని, ప్రవేశ పరీక్షకు ధరఖాస్తు చేసుకున్న విధ్యార్థులు సోమవారం నుంచి వెబ్సైట్లో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకుని,పరీక్షా కేంద్రానికి విద్యార్థులు గంట ముందు చేరుకోవాలని ప్రిన్సిపాల్ అమ్తుల్ జమాల్ అస్రా తెలిపారు.



## వేప కషాయం తో చీడపురుగుల నివారణ

(జహీరాబాద్

శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు తమ గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమం లో జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో వేప ఆకుల కషాయం తో వివిధ కూరగాయలు,ఆకు కూర పంటల్లో వచ్చే చీడ పురుగులు నివారణ తెగుళ్ల నివారణ పై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందీ. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ విద్యార్థులకు దగ్గర ఉండి దిశ నిర్దేశం చేశారు.ముఖ్యంగా రైతుల పొలం గట్ల పక్కన ఉండే వివిధ మొక్కల నుండి కూడా చీడ పీడలను నివారించ వచ్చని తెలిపారు.అందులో ఈ ఈ వేప కషాయం ముఖ్య భూమిక పోషిస్తున్నట్లు తెలిపారు

# క్యాన్సర్ బాధితురాలికి.. రూ. 10లక్షల నగదు సాయం అందించిన జగ్గారెడ్డి

(సంగారెడ్డి

సదాశివపేటకు చెందిన ఆమని అనే మహిళ ఇంటికి వెళ్లి పరామర్శించి10లక్షల నగదు సాయం చేసిన జగ్గారెడ్డి చికిత్స కోసం ఇప్పటి వరకు రూ. 7లక్షల అప్పులు చేశానన్న బాధితురాలు భర్త చనిపోయాడని, ఇద్దరు ఆడపిల్లలతో దయనీయ జీవితం గడుపుతున్నానని విలపించిన ఆమని ఈ నరకం భరించలేక ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నానని, పిల్లల కోసం బతుకుతున్నానని చెప్పిన ఆమని.తక్షణమే రూ. 10లక్షలు అందించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



# "రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు-ఎమ్మెల్యే రంగారెడ్డి

### -యాచారంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య

యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 22):. రైతులు దళారులను నమ్మొద్దని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు, ఎమ్మెల్యే రంగారెడ్డి, డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు. రైతులు పండించిన పంటకు ఏ గ్రేడ్ కు 2320, సాధారణ గ్రేడ్ కు 2300, ఏ గ్రేడ్ కు కింటల్ కు 500 బోనస్ వర్తింపజేస్తుందన్నారు. రైతులు వరి ధాన్య కొనుగోల కేంద్రాలను సద్వినిగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవినాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్, మంకాల కర్ణాకర్, డైరెక్టర్లు మస్క నరసింహ, గులాం అక్బర్, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్లు, సీఈఓ నాగరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 22

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించబడుతుందని పలువురు సీనియర్ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని ముందస్తు బడి బాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల చింతపల్లి, ప్రైమరీ స్కూల్, వెంకటేశ్వర నగర్, గోడకొండ్ల,పోలేపల్లి రాంనగర్ లోని ప్రాథమిక పాఠశాల, బోట్ మీ తండాలో ని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల ను కలిసి ప్రభుత్వ పాఠశాల లోనే తమ విద్యార్థులను చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. నేడు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల ప్రైవేట్ పాఠశాల కు దీటుగా నడిపిస్తున్నామని వారు పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థి అన్ని రంగాలలో రాణిస్తున్నారు. ఈ బడి బాట కార్యక్రమంలో చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామావత్ లక్ష్మి, మల్లేశం, ఎండి అన్వర్, ఓలే సుదీర్, శివ లీల, సౌజన్య, శివాని, దేవేందర్ రెడ్డి, పిచ్చయ్య, విద్యార్థి విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







# ఇంటర్ పరీక్ష ఫలితాల్లో చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ








చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 22

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాలలో చింతపల్లి మండలం నుండి డాక్టర్ ఆలూకా జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు 77% ఉత్తీర్ణత సాధించి నల్లగొండ జిల్లాలో రెండవ స్థానంలో నిలిచింది. ఈ ఫలితాలలో యాసాని శ్రీ లాస్య-( కాలేజ్ టాపర్ ) ఎంపీసీ సెకండ్ ఇయర్ 969 మార్కులు సాధించింది. అదేవిధంగా కొత్తకొండ అశ్రేష బైపిసి లో 947 మార్కులు సాధించి కాలేజీ టాపర్గా నిలిచింది. హెచ్ ఇ సి లో పులి కంటి మాధవి 719 మార్కులుసాధించి విజేతలు గా నిలిచారు. వీరితోపాటు ఎంపీసీలో గుంతల శివ చరణ్ రెడ్డి 820, బైపీసీలో తన్వీర్ 857, సీఈసీలో జబ్బు తరుణ్795, ఎండి నవాజ్ బాబా 694, హెఇ సి లో బొడ్డు శివ 669 మార్కులు సాధించి కాలేజీకి మంచి పేరు తీసుకు రావడం జరిగిందని కాలేజీ ప్రిన్సిపాల్ బి. ధనరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కాలేజీ ప్రిన్సిపల్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఉత్తమమైన అధ్యాపక బృందం కలిగి ఉండటం క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో మా కాలేజీ విద్యార్థులు కష్టపడి చదవడంతో జిల్లాలో రెండో స్థానం మాకు దక్కిందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోధించిన అధ్యాపక బృందానికి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేసినట్లు వారు పేర్కొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన యశ్విత

### -ఏ గ్రేట్ 98.7 శాతం

యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 22):. హైదరాబాదులో శ్రీ చైతన్య కళాశాల లో ఇంటర్ ఫలితాల్లో తవుటం యశ్విత సత్తా చాటింది. %దీఱ జూ౩% గ్రూప్ 98.7% ఏ గ్రేట్, ఉత్తీర్ణత సాధించటం ద్వారా కళాశాల యజమాన్యం ఆ విద్యార్థిని అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి తల్లిదండ్రులు ఇద్దరు వైద్యులే, హైదరాబాదులో ఒక చిన్న ఆసుపత్రి స్వయంకృషితో పనిచేసుకుంటూ, పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్యం చేసుకుంటున్నారు. అమ్మాయి ఏ గ్రేట్ లో ఉత్తీర్ణత సాధించటం తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



# ఆరుట్లగ్రామంలో మాజీ హెూం శాఖమంత్రి పటోళ్ల ఇంద్రారెడ్డి 25వ.వర్ధంతి

మంచాల ఇబ్రహీంపట్నం సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 22 మంచాల మండలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హెూంశాఖ మంత్రి. పటోళ్ల ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం మాజీ అధ్యక్షుడు. ముచ్చర్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామంలో ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు. వేసి ఘనంగా. నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సహకార బ్యాంక్ చైర్మన్ హన్మంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు. వింజమూరి రాంరెడ్డి. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి గుండెమోని జయమ్మ మల్లేష్ ముదిరాజ్ హాజరై మాట్లా డుతూ స్వర్గీయ మాజీ హెూం శాఖ మంత్రి పటోళ్ల ఇంద్రారెడ్డి విద్యార్థి దశనుండే ప్రజల కోసం పనిచేస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేసిన గొప్పనాయకుడు గతంలోనే తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన గొప్ప రాజకీయ నాయకుడు పటోళ్ల ఇంద్రారెడ్డి అని అన్నారు. ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయా లని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్,ఆరుట్ల మాజీ సర్పంచ్ లు సుంకరి పాండరి నాథ్ గౌడ్. కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి. మాజీ ఎంపీటీసీలు. కావాలి శ్రీనివాస్ ముదిరాజ్.ఎద్మ నరేందర్ రెడ్డి, మంచాల వ్యవసాయ సహకార బ్యాంక్ డైరెక్టర్ జెనిగే.వెంకటేష్ యాదవ్. ఇబ్రహీంపట్నంమార్కెట్ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్.కాంగ్రెస్ పార్టీఆరుట్ల.గ్రామశాఖ.అధ్యక్షుడురావుల.బాషా. కార్యదర్శి దాసరమోని.రమేష్ ముదిరాజ్.ఆరుట్ల.ఇందిరమ్మ కమిటి సభ్యులు. కంబాల.పల్లి. బుగ్గ రాములు.చెరుకు నరసింహగౌడ్,బుట్టి.కృష్ణ ముదిరాజ్.జిల్లా.నాయకుడు.వెదిరె.వెంకట రమణ రెడ్డి. సీనియర్ నాయకుడు. దండు హన్మంత్ రెడ్డి .మాధగోని.జంగయ్య గౌడ్. గుడ్డీ.మల్ల.చంద్రయ్య ముది రాజ్.చీమల.జంగయ్య.యాదవ్ దుసారి.బాలశివుడుగౌడ్.రమాకాంత్.నుతనగంటి.సదానందం. ఎల్లరెడ్డి. చిల్లపురం. గాలయ్య జెనిగే. కొమురయ్య యాదవ్. అంతటి రాజు గౌడ్. మార సురేష్ సుంకరి దానయ్య గౌడ్. యూత్ కాంగ్రెస్.నాయకులు.ఇబ్రహీంపట్నం.నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు. వెదిరె.సికిం దర్ రెడ్డి.



మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు. రావుల రాఘవ. ఆరుట్ల గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు. దాసరమోని అశోక్ ముదిరాజ్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులు వాడి భూసారాన్ని పెంచుకోవాలి

**-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్**

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 22 రైతులు సేంద్రియ ఎరువులను వాడి భూసారాన్ని పెంచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామం రైతు వేదికలో మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కిసాన్ సంఘోష్టి పీఎం ప్రణామ్ పథకంలో భాగంగా సేంద్రియ ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ ఎరువులను వాడి భూసారని పెంచుకోవాలని, రసాయన ఎరువులు వాడటం వల్ల భూమిలో ప్రతి ఏటా భూసారం తగ్గుతుందని దీంతో రాబోయే రెండు మూడు తరాల్లో వ్యవసాయానికి ఉపయోగపడే భూమి ఎక్కడ లేకుండా పోతుందని కనీసం తినడానికి తిండి గింజలు కూడా దొరకడం కష్టమవుతుందన్నారు. భూసారాన్ని పరిరక్షించుకోవాలంటే కృత్రిమ రసాయన ఎరువుల వాడకాన్ని దశలవారీగా పూర్తిగా తగ్గించుకోవాలన్నారు. గతంలో మన పూర్వీకులు ఆచరించిన వ్యవసాయ సాంప్రదాయాలను సేంద్రియ ఎరువులను వాడితే భూసారాన్ని కాపాడుకోవడంతోపాటు పంట దిగుబడి సైతం ఊహించని రీతిలో పెరుగుతుందని వారు రైతులకు సూచించారు. సేంద్రియ ఎరువులతో పండించిన పంట ఉత్పత్తులను భుజించడం వల్ల మనిషి ఆరోగ్యం సైతం మెరుగుపడుతుందన్నారు. దీంతో ఆస్పత్రిల ఖర్చులు కానీ ఇంకా తగ్గుతాయని అన్నారు. రసాయన ఎరువులతో కూడిన పంట ఉత్పత్తులు తినడంతోటే ప్రతి ఒక్కరు ఏదో ఒక అనారోగ్యానికి గురి కావాల్సిన పరిస్థితి ఎదురవుతుందన్నారు. సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు గ్రీన్ మోనార్ ను ఎక్కువగా ఉపయోగిస్తే నెలలో భూసారం పెరుగుతుందని రైతులకు సూచించారు. రైతులు పత్తి గింజలు కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని నకిలీ విత్తనాలు కొని మోసపోకూడదన్నారు. ప్రభుత్వం గుర్తింపు పొంది లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద మాత్రమే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే బిల్లును తీసుకొని సీజన్ అయ్యేంతవరకు ఆ బిల్లును రైతులు జాగ్రత్తగా



పెట్టుకోవాలన్నారు. నకిలీ పత్తి గింజలు ఎవరైనా విక్రయించినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ శ్రీలక్ష్మి, చింతపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో శ్రవణ కుమారి, మద్రాస్ ఫర్టిలైజర్ ప్రైవేట్ లిమిటెడ్ మిర్యాలగూడ మేనేజర్ రామారావు, ఏఈవోలు,మధు,శ్రీలత, మాధవి, అనంతలక్ష్మి, మౌనిక, ఫర్టిలైజర్ డీలర్స్ కుంభం పుల్లారెడ్డి, పూల యాదయ్య, గ్రామ రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సిపిఎం బహిరంగ లేఖ

## -మంజీరా నది జలాలను నక్కవాగు కాలుష్యం నుండి కాపాడాలి

సంగారెడ్డి)
సంగారెడ్డి జిల్లా ప్రజల జీవనాధారమైన మంజీరా నది నక్కవాగు కాలుష్యం జలాలు ఫార్మా, కెమికల్ పరిశ్రమల నుండి వచ్చే వ్యర్ధాలతో మరో మూసినది అయ్యే ప్రమాదం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు..

మంగళవారం సంగారెడ్డిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ గ్రామస్తులు తో కలిసి బహిరంగ లేఖ ను విడుదల చేసింది..ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ మంజీరా నదిలోకి రాకుండా నక్కవాగు కాలుష్యం నీళ్ళను వివిధ పరిశ్రమల నుండి వెదజల్లే వ్యర్థాలు కాలుష్యం ను అరికట్టకపోతే భవిష్యత్ తరాలకు మంజీరా నది మరో మూసినది గా మారే ప్రమాదం ఉందని అన్నారు..

పటాన్చెరువు పాశమైలారం ముత్తంగి ఇస్మాయిల్ ఖాన్ పేట నుండి నక్కవాగు చౌటకూర్ మండలం ఏటిగడ్డ లింగంపల్లి గ్రామం వద్ద మంజీరా నదిలో కలుస్తుంది. ఇప్పటికే నక్కవాగు కెమికల్, ఫార్మా పరిశ్రమల నుండి విడుదల చేసే వ్యర్థాలు కాలుష్యం నీళ్లతో పూర్తిగా కాలుష్యం బారిన పడి ఎడారిగా మారింది.. నక్కవాగులో ప్రవహించే కాలుష్యం జలాలు మంజీరా నదిలో తలుస్తున్నాయి.. దీంతో మంజీరా నది జలాలు కాలుష్యం అవుతున్నాయి.. సంగారెడ్డి జిల్లాలోని ఏటిగడ్డ లింగంపల్లి, కోర్పోల్, అల్మైపేట, సాయిబాన్ పేట, బోరపట్ల, కాసాల, రెడ్డి ఖానాపూర్, కొన్యాల, పన్యాల, సిరిపురం, చింతకుంట గ్రామాలు, మెదక్ నిజామాబాద్ జిల్లాలోని గ్రామాలు సైతం కాలుష్యం బారిన పడే పరిస్థితి ఉంది... నక్కవాగు నుండి మంజీరా నదిలో కలిసే

ఏటిగడ్డ లింగంపల్లి గ్రామ ప్రజలు దుర్వాసనతో శ్వాస పీల్చుకోలేని పరిస్థితి బతుకుతున్నారు.. మంజీరా నది మీద చెక్ డ్యాం 12 అడుగుల ఎత్తు కట్టడంతో భారీగా నక్కవాగు నుండి వచ్చే కెమికల్ వ్యర్థాలు కాలుష్యం జలాలు నిండిపోయింది.. పూర్తిగా మంజీరా జలాలు కలిసితమైనాయి..

**నాడు మంజీరా నది జలాలే ప్రజలకు జీవనాధారం**

మంజీరా నదే పరివాహక ప్రాంత ప్రజలకు జీవనాధారం.. స్నానాలకు బట్టలు ఉతకడానికి, తాగడానికి, పశువులకు తాగడానికి కడగడానికి వ్యవసాయానికి అన్నిటికీ వాడుకుని పరిస్థితి ఉండేదాని అన్నారు.

**నేడు మంజీరా నది జలాలు కాలుష్యం విషపు కోరలో..**

మంజీరా నది లోకి వస్తున్న నక్కవాగు కాలుష్యం నీళ్లతో పెద్ద ఎత్తున దుర్వాసన వస్తుంది. గ్రామ ప్రజలు గాలి పీల్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. శ్వాస కోస సంబంధిత వ్యాధులు వస్తున్నాయి. విపరితమైన దోమల బెడదతో మలేరియా డెంగ్యూ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. వ్యవసాయానికి సైతం వాడే పరిస్థితి లేకుండా పోయింది.. పంట పొలాల్లో రైతు కూలీలు పనిచేస్తుంటే నీళ్లు తగిలి దురదలు దద్దులు మంటలు వచ్చి శారీరక సమస్య ఉత్పన్నమవుతున్నాయి..

మంజీరా నది మీద చెక్ డ్యాం నిర్మించడంతో మరిన్ని సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. చెక్ డ్యాం లేనప్పుడు నీళ్లు ప్రవహించేవి.. చెక్ డ్యాం కట్టిన తర్వాత అనేక సమస్య ఉత్పన్నమవుతున్నాయి. నక్క వాగు కాలుష్యం పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలు స్టోరేజ్ కావడంతో పెద్ద ఎత్తున దుర్వాసన దోమలు నీరు గాలి కాలుష్యం గ్రౌండ్ వాటర్ సైతం కలుషితం అవుతున్నాయని అన్నారు..పచ్చటి పంట పొలాలతో శేష్యశ్యామలంగా ఉండే ఏటిగడ్డ లింగంపల్లి కాలుష్యంతో ఎడారిగా మారే పరిస్థితీభవిష్యత్తులో జన్యుపరమైన సమస్యలతో పుట్టే పిల్లలు అంగ వికలాంగులుగా పుట్టే ప్రమాదం ఉంది.. ఇక్కడి గ్రామాలలో పెళ్లిళ్లకు పిల్లలను ఇవ్వడం గానీ తీసుకుపోవడం గాని లేకుండా పోయే పరిస్థితి వస్తుందని ఆందోళనలో ప్రజలు ఉన్నారు..




**పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పిసిబి అధికారులు నిద్రావస్థలో**

నిమ్మకు నీరెత్తినట్టుగా నిర్లక్ష్యంగా పిసీబీ అధికారులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు..ఇప్పటివరకు కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమల మీద కేసులు నమోదు చేయలేదు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.. గ్రామస్తులు కలుషితమైన నీళ్ల బాటిల్లతో ప్రజావాణిలో కలెక్టర్ గారికి బాదను విన్నవించడంతో తక్షణమే పరిశీలించి నివేదిక్ ఇవ్వాలని కలెక్టర్ గారు పీసీబీ అధికారులను ఆదేశించారు. కానీ ఇప్పటివరకు పిసీబీ అధికారులు పట్టించుకోలేదు..

**మంజీరా నది మరో మూసినది అయ్యే ప్రమాదం కనిపిస్తుంది..**

కావున మంజీరా నదిలోకి నక్కవాగు కాలుష్యం జలాలు వ్యర్థాలు కలవకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, మంజీరా నదిలోకి కాలుష్యం నీళ్లను వ్యర్థాలను వదులుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ఏటిగడ్డ లింగంపల్లి వద్ద నిర్మించిన చెక్ డ్యామ్ తొలగించాలని, మంజీరా నది మరో మూసి నది కాకుండా తమరు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు

# ఉరివేసుకొని ఒకరు మృత్తి

పుల్కల్



సంగారెడ్డి జిల్లా ఉమ్మడిపుల్కల్ మండలంలోని న్యూఓన్నాపూర్ లొఎస్.ఐ.క్రాంతి కుమార్ పాటిల్ తెలిపిన వివరాలప్రకారం ఈవిధంగా ఉన్నాయివడ్డే రాఘవ తండ్రి శ్రీనివాస్ వయసు 33 సంవత్సరాలు వృత్తి తాపీ మేస్త్రి గ్రామం ఓన్నాపురం చౌటుకూరు మండలం అను వ్యక్తి సోమవారం నాడు రాత్రి అందాజు 8 గంటలకు తను నివసిస్తున్న తన ఇంట్లోకి వెళ్లి తలుపు పెట్టుకున్నాడు.మంగళవారం నాడు ఉదయం ఏడు గంటలకు మృతుడు రాఘవ మామ అయిన వెంకయ్య వెళ్లి చూడగా తలుపు తీయనందున ఎంత సేపటి పిలిచినప్పటికీ లోపల నుండి ఎటువంటి శబ్దం రానందున తలుపు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా రాఘవ ఇంట్లో పైపులకు ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు. రాఘవకు గత నాలుగు నెలల క్రితం తన భార్య అయిన దుర్గమ్మ చనిపోయినప్పుడు నుంచి జీవితంపై విరక్తి చెంది మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడు. పై విషయంపై వడ్డే వెంకటయ్య తండ్రి అన్నమయ్య వయసు 50 సంవత్సరాలు కులం వడ్డెర వృత్తి కూలీ గ్రామం ఉన్నాపురం చౌటుకూరు మండలం గారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతున్నదని ఎస్.ఐ.క్రాంతి కిరణ్ పాటిల్ అన్నారు.

# బోధి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన

(నారాయణ ఖేడ్




బోధి పాఠశాలలోనినారాయణఖేడ్ డివిజన్ షీ టీమ్ పోలీసు సిబ్బంది వారిచేత పాఠశాల విద్యార్థినులకు నేటి సమాజంలోని ఆడపిల్లలు మరియు మహిళల భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సమాజంలోని మహిళలు , ఆడపిల్లలు సైబర్ నేరాలు మరియు అపరిచిత వ్యక్తుల నుంచి అప్రమత్తంగా ఉండాలని తగు సూచనలు తెలిపారు. దీనిలో భాగంగా మహిళల ఫిర్యాదులో భాగంగా 1098 మరియు 100 నంబర్లకు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఎ ఎస్ ఐ తులసి రామ్ పీసీ చాంగు బాయి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశం, సిబ్బంది విజయ్ కుమార్, సిద్ధిరాం ,నిర్మల , లక్ష్మణ్ సాగర్, ఈశ్వర్ గౌడ్ పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో సాహితీ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

(నారాయణఖేడ్:




రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని సాహితీ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. బైపీసీ విభాగంలో దూదేకుల సభ 968/1000 మార్కులు, ఎన్. శ్రియ 911/1000 మార్కులతో మెరిశారు. అలాగే మొదటి సంవత్సరం విద్యార్థిని కైకషన్ 435/500 మార్కులు సాధించింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ ఆచారి మాట్లాడుతూ, "విద్యార్థులు చూపిన కృషి, అధ్యాపకుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. ఈ విజయాన్ని ఒక ప్రేరణగా తీసుకొని భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సాధిస్తామని" తెలిపారు. విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, కళాశాల యజమాన్యానికి మరియు బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. కిషన్, యాజమాన్య సభ్యులు అనిల్ కుమార్, నర్సింలు, విజయ్ కుమార్, ఉదయ్,మాణిక్ ప్రభు, బాల్రాజ్, నాగరాజ్, కలేక్, ప్రతాప్, తుకారం తదితరులు పాల్గొన్నారు

# అర్హులకు ఇంద్రమ్మ గృహాలు కేటాయించాలి

(నాగలి గిద్ద



నాగల్ గిద్ద మండలంలో వివిధ గ్రామంలో అర్హులైన వారికి ఇంద్రమాగృహాలు కేటాయించాలి అలాగే పక్క సర్వే చేసి అర్హులైన వాళ్లకే కేటాయించాలి అలాగే గత ఐదు సంవత్సరాల నుంచి వర్షానికి కూలిపోయిన ఇల్లువాలకు అప్పటి ప్రభుత్వం కొంతమందికి నష్టపరిహారం చెల్లించారు కొందరికి నష్టపరిహారం అందలేదు ఈ ప్రభుత్వం దృష్టి పెట్టి అందరికీ ఇంద్రమ్మ గృహాలు కేటాయించాలని కెవిపిఎస్ మండల అధ్యక్షుడు ఎస్ గణపతి అన్నారు.

# మనూర్: కళాశాల టాపర్ గా జూకంటి లక్ష్మి

మనూర్



ఇంటర్ ఫలితాల్లో మనూర్ ప్రభుత్వ కళాశాల టాపర్ గా మనూర్ గ్రామానికి చెందిన జూకంటి లక్ష్మి నిలిచింది. 866 మార్కులు సాధించి ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్య అందుతుందని చాటి చెప్పింది. దీంతో కళాశాల బృందం ఆమెను అభినందించింది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకులు మంచి చదువు చెప్పడంతో ఈ మార్కులు సాధ్యం అయ్యాయని ఆమె తెలిపింది.

# కంటెయినర్ క్లినిక్ ప్రారంభించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

(కంగ్టి



కంగ్టి మండల కేంద్రంలో మంగళవారం ఇండియన్ ఆయిల్ ద్వారా ఒక.సిఎస్ఆర్. సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన కంటెయినర్ క్లినిక్ ప్రారంభించిన సంగారెడ్డీ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కంటెయినర్ క్లినిక్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో వారితో పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి,,షాదుల్ సాబ్ సిడిసి చేర్మెన్, దామ నాగన్న మాజీ ఎంపీపీ,వినోద్ పాటిల్,రమేష్ చౌహాన్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, కాలే రాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, దిగంబర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్,సర్దార్ కంగ్టీ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.